TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పోలగోని రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 97 | పేజీలు : 8 | బుధవారం 11 సెప్టెంబర్ 2024 | వెల : 4/-

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ రాష్టంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్

పి.వెంకటేష్

9949360937,9100900931



## రుణభారంతో రాష్ట్రం సతమతం

- తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలి
- ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయి
- కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు
- ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి

హైదరాబాద్

తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని ఆర్థిక మంత్రి, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి - మిగతా3లో

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర

- దేశంలోనే తెలంగాణ యంగెస్ట్.. ది ఫ్యూచర్ స్టేట్
- దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది
- గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుంది
- ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయి
- రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం
- 16వ ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. - మిగతా3లో



భూమివైపు దూసుకొస్తున్న

## భారీ గ్రహశకలం

- క్రికెట్ స్టేడియం కంటే పెద్దదంటున్న ఇస్రో చీఫ్
- 2029లో భూమికి సమీపం నుంచి ప్రయాణించనున్న అపోఫిస్ అనే గ్రహశకలం
- దీనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పిన ఇస్రో చీఫ్ సోమనాథ్
- భూమికి పొంచివున్న ముప్పుని నివారించేందుకు ఏ దేశానికైనా సహకరిస్తామని వెల్లడి



# భూమివైపు దూసుకొస్తున్న భారీ గ్రహశకలం



భూగ్రహాన్ని మరో అస్టెరాయిడ్ భయపెడుతోంది. భయోత్పాతాలు సృష్టిస్తాడని ఈజిప్ట్ ప్రజలు భావించే 'అపోఫిస్' అనే దేవుడు పేరును ఈ ఆస్టెరాయిడ్‌కు పెట్టారు. ఈ గ్రహశకలం ఏప్రిల్ 13, 2029న భూమికి అత్యంత సమీపం నుంచి ప్రయాణించనుందని ఖగోళ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కాగా ఈ అస్టెరాయిడ్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అత్యంత నిశితంగా పరిశీలిస్తోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం కంటే పెద్దగా ఉన్న ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకొస్తోందని, దీనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇస్రో చీఫ్ డా.ఎస్ సోమనాథ్ వెల్లడించారు. ఈ ఆస్టరాయిడ్ పేరు 'అపోఫిస్' అని, 2029 ఏప్రిల్ 13న ఇది భూమికి అతి సమీపం నుంచి ప్రయాణించనుందని చెప్పారు.

భూమికి 32,000 కిలోమీటర్ల ఎత్తులో వెళుతుందని, అంటే భారత జియోస్టేషనరీ శాటిలైట్స్ పరిభ్రమించే కక్ష్యల కంటే దగ్గరగా ఈ ఆస్టరాయిడ్ ప్రయాణించే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

ఇక, పరిమాణం పరంగా చూస్తే ఇంత పెద్ద గ్రహశకలం గతంలో ఎప్పుడూ భూమికి ఇంత సమీపం నుంచి వెళ్లలేదని వివరించారు. ఇది భారత అతిపెద్ద విమాన వాహక నౌక అయిన ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే కూడా పెద్దగా ఉంటుందని చెప్పారు. ఈ గ్రహశకలం పరిమాణం సుమారు 340-450 మీటర్ల వ్యాసం కలిగి ఉండొచ్చని చెప్పారు. 140 మీటర్ల వ్యాసం కంటే పెద్దగా ఉన్న ఏ గ్రహశకలం భూమికి సమీపం నుంచి ప్రయాణించినా ప్రమాదకరమైనదిగా పరిగణిస్తారని సోమనాథ్ చెప్పారు.

ఒక భారీ ఆస్టరాయిడ్ మానవాళి మనుగడకు ముప్పు అని, ఆ ముప్పును ఎదుర్కొనే విషయంలో ఇస్రో క్రియాశీలకంగా ఉందని ఆయన చెప్పారు. నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్ ఆస్టరాయిడ్ 'అపోఫిస్'ను నిశితంగా పర్యవేక్షిస్తోందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో భూమికి పొంచివుండే ముప్పులను నివారించేందుకు భారత్ సిద్ధమని, ఈ మేరకు అన్ని దేశాలకు తమ సహకారం అందిస్తామని సోమనాథ్ చెప్పారు. 300 మీటర్ల కంటే పెద్దగా ఉంటే గ్రహశకలం ఖండాలను నాశనం చేసే అవకాశం ఉంటుందని, ఇక 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ వ్యాసం ఉండే గ్రహశకలాలు ఢీకొంటే భూమి వినాశనం అవుతుందని చెప్పారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఒక భారీ గ్రహశకలం మానవాళి అస్తిత్వానికి నిజమైన ముప్పు. ఇలాంటి ముప్పుల విషయంలో ఇస్రో అప్రమత్తంగా ఉంది. మా 'నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్' గ్రహశకలం 'అపోఫిస్'ను చాలా దగ్గరగా పర్యవేక్షిస్తోంది. మనం జీవించడానికి ఒకటే భూమి ఉంది. అందుకే భవిష్యత్‌లో భూమికి ఎదురయ్యే ముప్పుల ఎదుర్కొనే విషయంలో భారత్ అన్ని దేశాలతో కలిసి పని చేస్తుంది. సహకరిస్తుంది" అని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు. కాగా అపోఫిస్ గ్రహశకలాన్ని శాస్త్రవేత్తలు తొలిసారి 2004లో గుర్తించారు. భూమికి అతి సమీపం నుంచి ప్రయాణించనుండడంతో శాస్త్రవేత్తలు దీనిని జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆస్టెరాయిడ్ గమనాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. భూమిపై దీని ప్రభావం ఏవిధంగా ఉండబోతోందనేదానిపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. అయితే ఈ ఆస్టెరాయిడ్ భూమిని తాకకపోవచ్చునని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

# నిరసన చేస్తున్న 51 మంది వైద్యులకు నోటీసులు



ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి యాజమాన్యం 51 మంది వైద్యులకు నోటీసులు జారీచేసింది. బుధవారం విచారణ కమిటీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రమాదంలో పడేశారని.. బెదిరింపు సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని.. పని వాతావరణాన్ని పాడు చేశారంటూ నోటీసుల్లో పేర్కొంది. కమిటీ ఎదుట తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిందేనని ఆసుపత్రి అథారిటీ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆర్‌జీ కర్ హాస్పిటల్ ప్రత్యేక కౌన్సిల్ కమిటీ నిర్ణయం ప్రకారం 51 మంది వైద్యులను విచారణ కమిటీ పిలిపించే వరకు ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు. నోటీసులపై ఆసుపత్రి ప్రిన్సిపాల్ సంతకాలు చేశారు. కాలేజీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధం విధించినట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ జాబితాలో సీనియర్ రెసిడెంట్స్, హౌస్ స్టాఫ్, ఇంటర్న్స్, ప్రొఫెసర్లు ఉన్నారు. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య అనంతరం ఆగస్టు 9 నుంచి జూనియర్ వైద్యులు నిరసన చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన ఘటన ఈ ఘటన దేశవ్యాప్తంగా దుమారం రేగడంతో పాటు పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. పశ్చిమ బెంగాల్‌లో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు ఆర్‌జి కర్ ఆసుపత్రిలో మరణించిన వైద్యుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తమ 'వర్క్ సమ్మె' కొనసాగుతుందని చెప్పారు. అయితే మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా విధుల్లో చేరాలని వైద్యులను సుప్రీంకోర్టు ఆదేశించింది. వైద్యులు విధుల్లో చేరకుంటే వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఈ మేరకు సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఈ కేసు దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టును సుప్రీంకోర్టులో సమర్పించింది. బెంగాల్ ప్రభుత్వం స్టేటస్ రిపోర్టును కూడా కోర్టులో దాఖలు చేసింది. వైద్యులు పనిచేయక 23 మంది మరణించారని అందులో పేర్కొన్నారు. విచారణ అనంతరం కోర్టు సీబీఐని కొత్త స్టేటస్ రిపోర్టును కోరింది. విచారణ సంస్థకు కోర్టు వారం రోజుల గడువు ఇచ్చింది. అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు సెప్టెంబర్ 17కి వాయిదా వేసింది.

## ఎన్నికల ప్రచారం కోసం ఎంపీకి తాత్కాలిక బెయిల్



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని బారామల్లా నియోజక వర్గం ఎంపీ షేక్ రషీద్ అలియాస్ ఇంజనీర్ రషీద్‌కు ఢిల్లీ పాటియాలా హౌస్ కోర్టు మంగళవారంనాడు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం అక్టోబర్ 2వ తేదీ వరకూ ఆయనకు బెయిల్ ఇచ్చింది. గడువు పూర్తి కాగానే ఆయన ఎన్ఐఏ ముందు లొంగిపోవాల్సి ఉంటుంది. రషీద్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2017లో ఎన్ఐఏ అరెస్టు చేసింది. 2019 నుంచి ఆయన తీహార్ జైలులో ఉంటున్నారు. కశ్మీర్‌లోని ఉగ్రవాద సంస్థలు, వేర్పాటువాదులకు ఉగ్రనిధులు అందజేశారన్న ఆరోపణలపై కశ్మీర్ వ్యాపారి జహూర్ వతలిని అరెస్టు చేసి విచారణ జరిపినప్పుడు రషీద్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో కశ్మీర్ వేర్పాటువాద నేద యాసిన్ మాలిక్, లష్కరే తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ చీఫ్ సైయద్ సలాహుద్దీన్ సహా పలువురి పేర్లను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. కాగా, రషీద్ ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ఓడించారు.

# క్లీనర్, గ్రీనర్ మొబిలిటీపై ఫోకస్



స్వచ్ఛమైన, పర్యావరణహిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టిసారించాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. భారత ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చర్ సొసైటీ 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళు తున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

## మోదీ శివలింగంపై తేలు.. శశిథరూర్ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు స్టే



**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని 'శివలింగంపై తేలు' అంటూ 2018లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో ప్రొసీడింగ్స్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కు ఒకింత ఊరట లభించింది. ఈ కేసు ప్రొసీడింగ్స్‌పై సుప్రీంకోర్టు మంగళవారంనడు తాత్కాలిక స్టే ఇచ్చింది. పరువునష్టం కేసు కొట్టివేయాలంటూ థరూర్ చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29న తోసిపుచ్చింది. దీంతో సుప్రీంకోర్టును థరూర్ ఆశ్రయించారు. న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, ఆర్.మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం తాజాగా కేసు విచారణ జరిపింది. శశిథరూర్ తరఫు న్యాయవాది మొహమ్మది అలీ ఖాన్ కోర్టులో తన వాదన వినిపించారు. పరువునష్టం కేసు వేసిన బీజేపీ నేత రాజీవ్ బబ్బర్ తొలుత ఈ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కానీ, వాటిని పబ్లిష్ చేసిన మ్యాగజైన్‌ను కానీ కేసులో చేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. దీంతో క్రిమినల్ డిఫమేషన్ కేసు ప్రొసీడింగ్స్‌పై కోర్టు తాత్కాలిక స్టే విధిస్తూ, నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని బబ్బర్‌కు నోటీసు జారీ చేసింది. దీనికి ముందు, థరూర్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ప్రధానమంత్రిపై 'శివలింగంపై తేలు' అని వ్యాఖ్యానించడం విచారకరమని, ప్రాథమిక ఆధారాల ప్రకారం ఆయన వ్యాఖ్యలు ప్రధానిని, బీజేపీని, ఆ పార్టీ ఆఫీసు బేరర్లు, సభ్యులను కించపరచేలా ఉన్నాయన పేర్కొంది

## అప్పట్లో కశ్మీర్ పర్యటన భయమేసింది...

### కేంద్ర మాజీ హెూం మంత్రి షిండే వెల్లడి



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీఏ హయాంలో కేంద్ర హెూం మంత్రిగా పనిచేసిన సుశీల్ కుమార్ షిండే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో జమ్మూకశ్మీర్‌లోని లాల్‌చౌక్‌ను సందర్శించేందుకు వెళ్లినప్పుడు తాను చాలా భయపడినట్టు చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. యూపీఏ హయాంలో పరిస్థితి అదయితే, ఇప్పటి తమ హయాంలో రాహుల్ గాంధీ విజయవంతంగా జమ్మూకశ్మీర్‌లో భారత్ జోడో యాత్ర సాగించారని వ్యాఖ్యానించింది. దు దశాబ్దాల తన రాజకీయ జీవితంపై 'ఫైవ్ డికేడ్స్ ఇన్ పాలిటిక్స్' అనే పుస్కకాన్ని షిండే మంగళవారంనాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2012లో కశ్మీర్ లోయలో తన పర్యటన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. "నేను హెూం మంత్రి కావడానికి ముందు విద్యావేత్త విజయ్ ధర్‌ను కలుసుకున్నాను. ఆయన సలహా అడిగాను. ఎక్కడపడితే అక్కడ తిరగవద్దని ఆయన సలహా ఇచ్చారు. లాల్ చౌక్ (శ్రీనగర్) వెళ్లి అక్కడ ప్రజలను కలుసుకోమని, దాల్ లేక్ చుట్టూ తిరగమని ఆయన చెప్పారు. ఆయన సలహా నాకు పబ్లిసిటీ ఇచ్చింది. హెూం మంత్రి ఎలాంటి భయం లేకుండా తిరుగుతున్నారని ప్రజలు అనుకున్నారు. అయితే నేను భయపడినట్టు ఎవరికి చెప్పగలను?" అని షిండే వ్యాఖ్యానించారు. అందర్నీ నవ్వించేందుకు ఈ విషయం చెప్పానని, వాస్తవానికి ఒక మాజీ పోలీసుగా ఇలా మాట్లాడకూడదని చమత్కరించారు.

## సుప్రీంకోర్టు ఆదేశించినా వెనక్కితగ్గని డాక్టర్లు..!

### డిమాండ్లు నెరవేర్చే వరకు విధుల్లోకి చేరేందుకు విముఖత..!




వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసులో విధులను బహిష్కరించిన జూనియర్ డాక్టర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5గంటల్లోగా విధుల్లో చేరాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, డిమాండ్లు నెరవేర్చే వరకు విధుల్లో చేరబోమని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. నేటి సాయంత్రంలోగా విధుల్లో చేరాలని.. ఆ తర్వాత ఎలాంటి ప్రతికూల చర్యలు తీసుకోబోమని కోర్టు నిరసన తెలుపుతున్న రెసిడెంట్ వైద్యుల సోమవారం తెలిపింది. తిరిగి విధుల్లో చేరితే నిరసన తెలిపిన వైద్యులపై ఎలాంటి శిక్షార్షమైన చర్యలు, బదిలీలు చేపట్టబోమని బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అయితే, డిమాండ్ల నెరవేర్చకపోతే సమ్మె కొనసాగిస్తామని ఆందోళన చేపడుతున్న వైద్యుల్లో ఒకరు తెలిపారు. కోల్‌కతా పోలీస్ కమీషనర్, హెల్త్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌ను సాయంత్రం 5 గంటల్లోగా తొలగించామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని.. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో మహిళా పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేహం లభ్యమైన కొద్ది గంటలకే జూనియర్ డాక్టర్లు ఆగస్టు 9న తమ సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మరో వైపు ఆర్థిక అవకతవకల కేసులో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ ప్రత్యేక కోర్టు మంగళవారం ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. సెక్యూరిటీ గార్డు అఫ్సర్ అలీతో పాటు ఇద్దరు సహచరులు, కాంట్రాక్టర్ వెండర్ బిప్లబ్ సిన్హా, సుమన్ హజ్రాలకు కోర్టు ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. అవసరమైతే మళ్లీ కస్టడీని కోరుతామని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఆర్‌జీ కర్ ఎంసీహెచ్‌లో వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు వ్యతిరేకంగా నిరసనల మధ్య ఆర్థిక అవకతవకల ఆరోపణలపై సందీప్ ఘోష్‌ను సీబీఐ ఈ నెల 2న అరెస్టు చేసింది. 3న కోర్టులో హాజరుపరుచగా ఎనిమిది రోజుల సీబీఐ కస్టడీకి పంపింది.

## రాష్ట్రంలో అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ బంద్..




**ఇంఫాల్ :** మణిపూర్‌లో డ్రోణులు, మిసైల్ దాడుల నేపథ్యంలో నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర హెూం మంత్రిత్వ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలు తిరిగి 16వ తేదీన పునరిద్ధరిస్తామని ఆ దేశాల్లో స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన డ్రోణులు, మిసైల్ దాడుల వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయ్యాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కైరావన్‌బంద్ మహిళా మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. మణిపూర్ ప్రాదేశికతతోపాటు పరిపాలన సమగ్రతను కాపాడాలంటూ వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజీపీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుని తొలగించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం నిరసనకారులు ఆందోళన చేపట్టారు. అందులోభాగంగా వారంతా రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భద్రతా దళాలు నిలువరించాయి. ఆ క్రమంలో ఆందోళనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో ఆందోళనకారులపై భద్రత దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ దాడులకు నిరసనగా మణిపూర్ యూనివర్శిటీ విద్యార్థులు సైతం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. విద్యార్థుల ఆందోళనలు, నిరసనల కారణంగా మధ్య తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో కర్ఫ్యూను పోలీసులు విధించారు. దాదాపు 16 నెలల క్రితం మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల కారణంగా దాదాపు 200 మందికిపైగా ప్రజలు మరణించారు. అలాగే వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఆ తర్వాత పరిస్థితి సద్దుమణిగిందని భావిస్తున్న తరుణంలో సెప్టెంబర్ 6వ తేదీన మళ్లీ డ్రోణులు, మిసైల్ దాడుల్లో చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా చోటు చేసుకున్న హింసలో 8 మంది మరణించగా.. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర

-మొదటిపేజీ తరువాయి

గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు.



ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా అదనపు ఆర్థిక సహాయం అందించాలన్నారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. తమ డిమాండ్‌ను నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధాని మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణంగా సహకారిస్తామని వెల్లడించారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాష్ట్రానికి తగినంత సహాయం అందించాలన్నారు. దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామని చెప్పారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో తమ మద్దతు కోరుతున్నామని, తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు తమ సిఫారసులు ఉపయోగపడతాయని వెల్లడించారు.

# రుణభారంతో రాష్ట్రం సతమతం

-మొదటిపేజీ తరువాయి

50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం ఈరోజు(మంగళవారం) జరిగింది. చైర్మన్, సభ్యులతో కూడిన ఈ సమావేశం కాసేపటి క్రితమే ప్రారంభమైంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా



ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు. సమాన తలసరి ఆదాయం పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు .

## మోసాలను ఎండగడుతున్నందుకే

# యూట్యూబ్ చానెళ్లపై రేవంత్ రెడ్డి అక్కసు

-మొదటిపేజీ తరువాయి

ఈ యూట్యూబ్‌లను నమ్ముకునే గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేశావు కదా..? గత ప్రభుత్వం మీద అబద్దాలు చెప్పించి అధికారంలోకి వచ్చావు కదా..? అవే యూట్యూబ్ చానెళ్లు నీ భండారాన్ని, నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాలను బయటపెడతుంటే ఇవాళ నీవు తట్టుకోలేకపోతున్నావు. తట్టుకోలేక నీ అక్కసును యూట్యూబ్ చానెళ్లను ఎండగడుతున్నావు. నీ గురించి ప్రజలకు అర్థమైపోయింది. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానళ్ళు ఒక్కటైతయి. నీ భండారాన్ని బయట పెడుతయి జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

**ముఖ్యమంత్రికి వీళ్ల వెతలు కనిపించడం లేదా..**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్**



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అమానుషమని అన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పుకునే ముఖ్యమంత్రికి వీరి వెతలు కనిపించకపోవడం శోచనీయమని విమర్శించారు. జీతాలు చెల్లించాలని కోరుతూ సిబ్బంది ఎన్నిసార్లు నిరసనలు తెలియజేసినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా ఉండటం లేదని అన్నారు. వారి గోడును పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విషజ్వరాలు విజృంభించి రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్న సమయంలో, ఆసుపత్రుల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్నదని అన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆసుపత్రి సిబ్బందికి శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, టీవీవీపీ ఆసుపత్రుల్లో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## అరికెపూడి గాంధీకి పీఏసీ ఛైర్మన్ ఇవ్వడం దుర్మార్గం..

**హైదరాబాద్:** ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) ఛైర్మన్ పదవి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇచ్చే సంప్రదాయం అనాదిగా వస్తోందని ఆయన చెప్పారు. అలాంటిది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఏ విధంగా ఇస్తారని వేముల ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపకూడదనే



దురుద్దేశంతోనే పదవిని గాంధీకి కట్టబెట్టినట్లు మాజీ మంత్రి ఆరోపించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడం రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే దీన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా కేటాయిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి వేముల నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..” పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వడం సంప్రదాయం. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం దుర్మార్గం. ప్రభుత్వ లోపాలు ప్రజలకు తెలియకూడదనే ప్రతిపక్షానికి పదవి ఇవ్వలేదు. ఎన్నికల విధానంలో జరగాల్సిన పీఏసీ ఏర్పాటు సెలక్షన్ ప్రాసెస్‌లో జరిగింది. మా పార్టీ నేత హరీశ్ రావు నామినేషన్ వేస్తే తిరస్కరించారు. ఆ పదవి కోసం నాలుగు నామినేషన్లు వచ్చినా ఎన్నికలు ఎందుకు జరగలేదు. శాసనసభ సంప్రదాయాలు తుంగలో తొక్కారు. అరికెపూడి గాంధీ.. కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం ప్రపంచమంతా చూసింది. ఆయన కాంగ్రెస్‌లో చేరిన వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో వచ్చినప్పుడు గాంధీ ఎందుకు ఖండించలేదు. పార్టీ మారిన నేతకు పీఏసీ ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారు. లోక్ సభలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ను పీఏసీ ఛైర్మన్‌గా నియమించారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక రాజ్యాంగం తెలంగాణలో మరో రాజ్యాంగం ఉందా?. రాజ్యాంగాన్ని కాపాడుతానంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ దీనికి సమాధానం చెప్పాలి. అనర్హత వేటు వేయాలని మేము ఇచ్చిన పిటిషన్ స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉంది. పెండింగ్‌లో ఉండగా ఆయనకు పదవి ఎలా ఇచ్చారు. నాకేంటి సిగ్గు అన్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ఉంది. పీఏసీలో హరీశ్ రావు ఉంటే మీకు భయమెందుకు?. గాంధీని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారు” అని అన్నారు.

## ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ :** బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన అందించాల్సింది పోయి.. వారి జీవితాలపైకి బుల్డోజర్లను పంపుతున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల



జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాయకష్టం చేసి, పస్తులుండి సంపాదించుకున్న ఆస్తిని నేలపాలు చేసిన రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ నిప్పులు చెరిగారు. నాడు వేదాలు వల్లించినందుకు మా నాలుకలను కోశారు.. శ్లోకాలను విన్నందుకు మా చెవుల్లో సీసం పోశారు.. తపస్సు చేసినందుకు మా శంభూకుడి తల నరికారు.. విశ్వాంతరాలను శోధించాలనుకొన్న మా రోహిత్ వేములను ఉరి వేశారు.. గుర్రాలనెక్కినందుకు, మీసాలు పెంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.. చదువుకుందామని గురుకులాలకొస్తే మా మట్టి దేహాలనుండి వాసనొస్తుందని ద్వేషిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. నేడు.. పొట్టచేతబట్టుకొని పట్నమొచ్చి పస్తులుండి, పిల్లలను చదివించుకుందమంటే మా గుడిసెలను కూలగొట్టి చివరికి మా బిడ్డల పుస్తకాలను కూడా ధ్వంసం చేస్తున్నరు అని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో.. జ్ఞానం నశించాలి.. అజ్ఞానం వర్ధిల్లాలి.. అమరులు ఒక కల.. తెలంగాణ ఒక వధ్యశిల.. ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి.. బంగళాల్లో సేదదీరుతున్న రేవంతన్న %-% భట్టన్నలు మాత్రం వర్ధిల్లాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరగా ప్రతీకార పాలన జిందాబాద్ అంటూ తన ట్వీట్‌ను ఆర్ఎస్పీ

## పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం విధించలేం

-మొదటిపేజీ తరువాయి

పిటిషనర్ కోర్టు ధిక్కార ఆధారాలు చూపలేకపోయారని తెలిపింది. నిమజ్జనం చివరి సమయంలో ధిక్కార పిటిషన్ సరికాదని హైకోర్టు పేర్కొంది. అలాగే, హైడ్రాను ప్రతివాదిగా చేర్చలేమని హైకోర్టు స్పష్టం చేసింది. గత ఆదేశాల సమయంలో హైడ్రా లేదని తెలిపింది. అలాంటప్పుడు ప్రతివాదిగా ఎలా చేర్చుతామని ప్రశ్నించింది. పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక ఆదేశాల కోసం అవసరమైతే పిటిషనర్ రిట్ దాఖలు చేయవచ్చునని సూచించింది.

## మూడు నెలల్లో బీసీ కుల గణన చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నాగుల శ్రీనివాస్ యాదవ్. ఈ క్రమంలో పిటిషనర్ వాదనలకు సానుకూలంగా స్పందించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చింది. మూడు నెలల్లో బీసీ కుల గణన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ నివేదికను కోర్టుకు సమర్పించాలని కోరింది. సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడనే. తెలంగాణలో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనేదే దానిపై చర్చ జోరుగా జరుగుతోంది. ఇప్పటికే సర్పంచుల పదవి కాలం ముగిసిన ఇంకా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అప్డేట్ ను ప్రభుత్వం ప్రకటించలేదు. కాగా కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా పలువురు కీలక నేతలు ఇప్పటికే ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే, స్థానిక సంస్థలు ఎన్నికలు వెంటనే జరపాలని ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వానికి ఒత్తిడి వస్తోంది. అయితే, దసరా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా హైకోర్టు కూడా బీసీ కులగణనపై ఆదేశాలు ఇవ్వడంతో దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు ముప్పు.కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు తలనొప్పిగా మారాయనే చెప్పాలి. ఇందుకు ప్రధాన కారణం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో స్థానికంగా కాంగ్రెస్ కు వ్యతిరేకత మొదలైంది. సెప్టెంబర్ నెలలో సగంలోకి వచ్చిన ఇంకా రైతు భరోసా- రైతు బంధునిధులను ఇంకా విడుదల చేయకపోవడంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతోంది. అలాగే రైతు రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ చెప్పుకున్నారు.. వాస్తవానికి వస్తే గ్రామాల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదనే చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యతిరేకతతో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికకు వెళ్తే పెద్ద దెబ్బ తగిలేలా కనిపిస్తోందని కాంగ్రెస్ అధిష్టానానికి నేతలు చెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## 499మందిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు: ఎమ్మెల్యే కేటీఆర్..



**హైదరాబాద్:** స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ల అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణే నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

## భద్రాచలం వద్ద 47 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

**48 అడుగులకు చేరుకోగానే రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్న అధికారులు**

**ఉదయం ఏడున్నరకు 43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం**

**ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసిన అధికారులు**





భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం అంతకంతకు ఎక్కువవుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద ఉద్ధృతి వేగంగా పెరుగుతోంది. దీంతో భద్రాచలం వద్ద నీటిమట్టం 47 అడుగులు దాటింది. సాయంత్రానికి 48 అడుగులకు చేరుకుంటుందని భావిస్తున్న అధికారులు... అప్పుడు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. ఈరోజు ఉదయం ఏడున్నర గంటలకు గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో వరద నీరు పెరుగుతుండటంతో సాయంత్రానికే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే పరిస్థితి కనిపిస్తోంది. నిన్న ఉదయం నుంచి గోదావరి నీటిమట్టం 20 అడుగులకు పైగా పెరిగింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద కారణంగా గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జలవనరుల శాఖ అధికారులు వెల్లడించారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో పాటు దిగువ ప్రాంతంలో ఉన్న శబరి ఉపనది పోటెత్తడంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ముంపు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# సంపాదకీయం

## ఆస్ట్రేలియాలో వెల్లివిరుస్తున్న సోషలిజం!


అక్కడేమీ ప్రభావితం చేసే విధంగా కమ్యూనిస్టు పార్టీ లేదు, పురోగామి ఉద్యమాలూ లేవు. వాటి పట్ల వ్యతిరేకత ఉన్న పాలకవర్గం, మీడియాదే ఆధిపత్యం. కమ్యూనిస్టులు కూడా కొన్ని పత్రికలు, వెబ్‌సైట్లు నడుపుతున్నప్పటికీ వాటి ప్రభావం పరిమితమే. అయినా ఆస్ట్రేలియాలో యువత సోషలిజం పట్ల సానుకూలత చూపుతున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. అభివృద్ధి చెందినట్లు చెబుతున్న దేశాలన్నింటా జనం ప్రత్యేకించి యువత పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల విముఖత చూపుతున్నారు. 2024 జూన్ 24న 'యుగవ్' అనే సంస్థ ఆస్ట్రేలియాలో జరిపిన సర్వేలో 18–24 ఏళ్ల మధ్య యువతలో 53 శాతం మంది సోషలిజం పట్ల సానుకూలత చూపగా తటస్థంగా 25 శాతం, పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలత వెల్లడించిన వారు 22 శాతం ఉన్నట్లు తేలింది. అదే మొత్తం అన్ని వయసుల వారిలో అలాంటి అభిప్రాయాలు వెల్లడించిన వారు 27–42–31 శాతాల చొప్పున ఉన్నారు. 2019 అక్టోబరులో 'యుగవ్' ప్రశ్నలకు 28 శాతం మంది ఆస్ట్రేలియన్లు తమకు సోషలిజం అంటే ఏమిటో తెలియదని చెప్పగా 13 శాతం మంది ఆ వ్యవస్థ కలుపుగోలుతనంతో ఉంటుందని చెప్పారు. సోషలిజాన్ని నిర్వచించమని అడిగిన ప్రశ్నకు అమెరికా యువత 60 శాతం మంది సరైన సమాధానం చెప్పగా ఆస్ట్రేలియన్లు 30 శాతమే ఉన్నారు. అలాంటి యువత 2024లో 53 శాతం మంది సానుకూలత చూపటాన్ని గమనించాలి. దీని అర్థం వారందరికీ సోషలిజం అంటే పూర్తిగా తెలిసిందని కాదు. సోషలిజం అంటేనే అణచివేత అని భావించిన స్థితి నుంచి బయటపడి "సోషలిజం" తాము జీవిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థ కంటే మెరుగ్గా ఉంటుందనే అభిప్రాయం ఏర్పరుచుకోవటాన్ని ఇక్కడ గమనించాల్సిన, ఆహ్వానించాల్సిన అంశంగా చూడాలి. వీరి శాతం ఏటేటా పెరుగుతున్నది. 'యుగవ్' 2019 అక్టోబరులో "కమ్యూనిజం బాధితులు" పేరుతో ఏర్పడిన ఒక సంస్థ తరఫున అమెరికా, ఆస్ట్రేలియాల్లో సర్వే చేసింది. యువతలో సోషలిజం అంటే సమ్మతి లేదా ఆదరణ పెరుగుతున్నదని ఆ సర్వేలో తేలినట్లు ప్రకటించింది. ఇదంతా ఎప్పుడు? సోషలిజంలో అణచివేస్తారు, భావ ప్రకటన స్వేచ్ఛ ఉండదు, భవిష్యత్ లేదు, అది విఫలమైంది అని ప్రచారం పెద్ద ఎత్తున జరుపుతున్న తరుణంలోనే అన్నది గమనించాలి. ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో కమ్యూనిస్టు వ్యతిరేకతను పెద్ద ఎత్తున రెచ్చగొట్టిన పరిణామాలను చూసిన పాత తరం వారిలో ఉన్న వ్యతిరేక భావం యువతరంలో లేదని ఆ సర్వేలో తేలింది. ఇప్పుడు కమ్యూనిజానికి వ్యతిరేకంగా తక్కువ ప్రచారం జరుగుతోందా? కానే కాదు, ఏ మాత్రం తగ్గలేదు. తాజా సర్వే జరిగిన నేపథ్యాన్ని చూస్తే అనేక దేశాల్లో యువత సోషలిజం గురించి అధ్యయనం చేయటంతో పాటు నయా ఫాసిస్టు, మితవాద శక్తులు తమ సమస్యలకు పరిష్కారం చూపగలవేమో అన్న భ్రమలతో అటువైపు కూడా మొగ్గుతున్నారు. ఫ్రాన్సులో, తాజాగా జర్మనీలోని తూర్పు ప్రాంతంలో జరిగిన ఒక రాష్ట్ర ఎన్నికల్లో పచ్చి మితవాదులు పెద్ద పార్టీగా అవతరించారు. జీవన ఖర్చు పెరగటం, గృహ సంక్షోభం ఆస్ట్రేలియన్ యువతను సోషలిజం గురించి ఆలోచింప చేస్తున్నదని తేలింది. జనాభాలో 18–34 ఏళ్ల వయస్సు వారిలో 41 శాతం మంది సోషలిజాన్ని సమర్థించగా, 35కు పైబడిన వారిలో 21 శాతం మంది ఉన్నారు. అదే వయసులో ఉన్నవారు పెట్టుబడిదారీ విధానాన్ని 34 శాతమే సమర్థించినట్లు విశ్లేషణలో తేలింది. యువత సోషలిజం వైపు ఎందుకు మొగ్గుతున్నారన్న ప్రశ్నకు యుగవ్ డైరెక్టర్ పాల్ స్మిత్ మాట్లాడుతూ యువతరం ఎంతో భిన్నమైన ఆర్థిక పరిస్థితిని చవిచూస్తున్నారని, 2008 ద్రవ్య సంక్షోభం తరువాత శ్రామికశక్తిలో చేరిన యువత అసంతృప్తికి లోనై సోషలిజం వైపు మొగ్గుతున్నట్లు చెప్పాడు. పెద్ద తరాలు మంచివేతనాలతో కూడిన జీవితాలను గడపగా యువతకు అలాంటి హామీ లేదని, విద్య, గృహాలకు ఎక్కువగా చెల్లిస్తున్నారని అన్నాడు. ఒక స్థిరమైన ఉపాధి లేకపోవటం, తాత్కాలిక పనివారిని తీసుకొనే వాతావరణం ఎక్కువగా ఉండటంతో వారసత్వంగా వచ్చినవి ఉంటే తప్ప అద్దె ఇళ్లలో నివసించలేని స్థితి ఏర్పడింది. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. గాజా వంటి చోట్ల జరుగుతున్న దారుణాలను సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నవారు పెట్టుబడిదారీ విధానం యుద్ధాలను ప్రోత్సహించటం ఎందుకని ప్రశ్నలు సంధించటం పెరిగింది. ఆస్ట్రేలియాలో పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు 64 శాతం మంది సోషలిజాన్ని అభిమానించగా, లేబర్ పార్టీ 31, సంకీర్ణ కూటమి మద్దతుదార్లలో కేవలం 12 శాతమే ఉన్నారు. కార్పొరేట్ల లాభాల కంటే జనం ప్రయోజనాలు, భూగోళాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు పెరుగుతున్నారు. యువతలో ఎందుకీ మార్పు? కమ్యూనిజం విఫలమైందని ప్రచారం జరిగిన చోటే పెట్టుబడిదారీ విఫలమైందని ఆ విధాన గట్టి సమర్థకుడైన థామస్ పికెట్టి వంటి వారు సాధికారికంగా స్పష్టం చేసిన తరువాత యువత ఆలోచించకుండా ఎలా ఉంటుంది? సోషలిస్టు చైనా, వియత్నాం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులనే నిత్యం వాడుతున్నపుడు ఆ వస్తువులను మన దేశంలో ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నాం అని ఎక్కడికక్కడ యువత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేరు. 1995–2010 మధ్య జన్మించిన వారిని జడ్ తరం అని పిలుస్తున్నారు. వీరిని సోషలిజం (ఆకర్షిస్తున్నదని) కవ్విస్తున్నదని కొందరు వర్ణించారు. ముఖ్యంగా అమెరికాలో ఈ ధోరణి కనిపిస్తోంది. అనేక మంది మేం సోషలిస్టులం అంటూ గర్వంగా చెప్పుకుంటున్నారు. ఒకవైపు అమెరికాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం ఇప్పటికీ పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంది. అయితే అక్కడ దిగజారుతున్న ఆర్థిక పరిస్థితులు యువతను ఆలోచింపచేస్తున్నాయి. కమ్యూనిజం, సోషలిజం గురించి వక్రీకరణలు కొనసాగుతున్నప్పటికీ టీచర్లు బోధిస్తున్న అంశాలలో డెన్మార్క్, నార్వే వంటి చోట్ల స్కాండినేవియన్ సోషలిజం గురించి చెబుతున్న అంశాలు వారిని ఆకర్షిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. అమెరికా కంటే అక్కడి పరిస్థితి మెరుగ్గా ఉన్నందున అలాంటి సోషలిజాన్ని ఎందుకు అమలు చేయకూడదనే ప్రశ్నకు సరైన సమాధానం వారికి దొరకటం లేదు. అయితే ఆ దేశాల్లో ఉన్న జనాభా మొత్తం కూడా అమెరికాలో ఒక రాష్ట్రంలో ఉన్నవారికి సమానమని. 30 కోట్ల మందికి సోషలిజాన్ని అమలు చేయటం, దీర్ఘకాలం కొనసాగించటం సాధ్యం కాదని మాత్రమే చెప్పటం వారికి సంతృప్తిని కలిగించటం లేదు. ఆయా దేశాల జిడిపితో పోలిస్తే అమెరికా జిడిపి ఎక్కువగా ఉన్నపుడు ఎందుకు సాధ్యం కాదు? మొత్తం మీద చెప్పాలంటే సోషలిజం గురించి ఆసక్తి కనపరుస్తున్న యువతను దారి మళ్లించేందుకు అక్కడి కమ్యూనిస్టు వ్యతిరేకులు నానా పాట్లు పడుతున్నారు. వారి జీవితానుభవం నుంచే అలాంటి ఆసక్తి కలుగుతున్నదని సామాజిక మాధ్యమం, మీడియా తప్పుదారి పట్టిస్తున్నదని, వ్యక్తిగత స్వార్థం యువతలో పెరిగిందని, దేశం ఏమైనా ఫర్వాలేదన్నట్లుగా తయారవుతున్నారని పెడబొబ్బలు పెడుతున్నారు. దీనికి తమను తామే నిందించుకోవాలంటున్నారు. అందరికీ ఆరోగ్య రక్షణ కావాలన్న డిమాండ్‌కు యువత మద్దతు ఇవ్వటానికి మేధావుల సైద్ధాంతిక బోధన కారణం కాదని, పెరుగుతున్న ఖర్చు, బీమా సౌకర్యం లేకపోవటమే అంటున్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లుగానే వాస్తవాలు, జీవిత అనుభవాల నుంచి పక్కదారి పట్టించాలంటే కుదరదు. అనేక దేశాల్లో ఇప్పుడు సోషలిజాన్ని యువత కోరుకోవటానికి పెట్టుబడిదారీ వ్యవస్థలలో వారి కలలు కల్లలు కావటమే కారణం. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారంతో జనాల బుర్రలు నిండటం తప్ప కడుపు నిండదని తేలిపోయింది.

# సామాజిక ఉద్యమకారుడు అగ్నివేశ్



ఆర్య సమాజ్ నేత, సామాజిక ఉద్యమ కారుడు స్వామి అగ్నివేశ్ (80) తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. దేశ వ్యాప్తంగా జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు, పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు. స్వామి అగ్నివేశ్ భ్రూణహత్యలు, వెట్టిచాకిరి, మహిళా సమస్యలపై, సామాజిక అంతరాలపై గొంతెత్తారు. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు సంపూర్ణ మద్దతు తెలపడమే కాకుండా, ఉద్యమ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొని, ఉద్యమ కారులను బలం చేకూర్చారు. 1939 సెప్టెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళంలోని సనాతన బ్రాహ్మణ కుటుంబంలో 1939 సెప్టెంబర్ 21న జన్మించారు. ఆయన అసలు పేరు వేపా శ్యాంరావు. నాలుగేళ్లకే తండ్రి మరణించడంతో అనంతరం ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న శక్తి అనే రాజ్యంలో దివాన్ అయిన తన తాత వారింట పెరిగారు. కోల్‌కతా లోని సెయింట్ గ్జేవియర్ కాలేజీ న్యాయశాస్త్రం, వాణిజ్యంలో డిగ్రీలు సంపాదించారు. కోల్‌కతా లోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. సభ్యసాచి ముఖర్జీ అనే ప్రఖ్యాత న్యాయవాది వద్ద జూనియర్ లాయర్‌గా పనిచేశారు. ఆ తర్వాత సభ్యసాచి ముఖర్జీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అయ్యారు. ఆర్య సమాజ్ సూత్రాలతో 1970లో "ఆర్యసభ" అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అంతేకాక, ఆయన ప్రముఖ న్యాయవాదిగా మత పరమైన సమస్యలపై మాత్రమే కోర్టులో వాదించే వారు. ఎన్నో సామాజిక సమస్యలపై పోరాటం చేశారు. ఆడపిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలు ఎక్కువగా చేయిస్తున్న రోజుల్లో అందుకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల హక్కులు, భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్య వర్తిత్వం వహించారు. 1977లో హర్యానాలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేగాక, మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 1981లో ఆయన మంత్రిగా ఉన్న సమయం లోనే బాలల వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు "బాండెడ్ లేబర్ లిబరేషన్ ఫ్రంట్"ను స్థాపించారు. మాయిస్టులతో చర్చలు జరపడంలో కీలకంగ పాత్ర పోషించారు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా గళమెత్తారు. ముఖ్యంగా ఢిల్లీ చుట్టుపక్కల ఉండే క్వారీల్లో కార్మికుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. హత్యానేరం ఆరోపణల్లో 14 నెలలు జైలు శిక్ష కూడా అనుభవించారు. 2011వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో అగ్నివేష్ కూడా పాలు పంచు కున్నారు. కొందరు నిరసన కారులు తన మీద వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలతో దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆయన ఆందోళనల నుంచి విరమించు కున్నారు. 2011 సంవత్సరంలోనే మావోయిస్టులు కిడ్నాప్ చేసిన ఐదుగురు ఛత్తీస్‌గఢ్ పోలీసులను విడిపించడంలో మావోయిస్టులతో జరిపిన బృందంలో అగ్నివేష్ కూడా ఒకరు. 1970లో సన్యాసం స్వీకరించారు స్వామి అగ్నివేష్. అయితే, ఆయన మీద హిందూ వ్యతిరేక ముద్ర పడింది. ఒడిశాలోని పూరీ జగన్నాథ్ ఆలయాన్ని హిందుయేతరుల కోసం కూడా తెరవాలంటూ ఆయన డిమాండ్ చేశారు. హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే అమర్‌నాథ్ శివలింగం కేవలం ఓ మంచు ముక్క అంటూ అగ్నివేష్ కామెంట్స్ చేయడంతో హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేశ్‌పై జార?ండ్ తదితర ప్రాంతాలలో ఆయనపై ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ కార్యకర్తలు పలుమార్లు దాడులు కూడా చేశారు. అయితే, అగ్నివేష్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీయడం సరికాదని స్పష్టం చేసింది. సెంటిమెంట్ మిళితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. 2008లో ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో జరిగిన జమైత్ ఉలేమా ఈ హింద్ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలకు హిందూ సంఘాల నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఎవరో కొందరు ఉగ్రవాదులు చేసే తప్పుడు పనులకు మొత్తం మతాన్ని తిట్టడం సరికాదని ఆయన అన్నారు. అసలు అమెరికానే నెంబర్ వన్ టెర్రరిస్టు అని కూడా అన్నారు. అగ్నివేష్ బిగ్ బాస్‌లో కూడా పాల్గొన్నారు. 2011 సంవత్సరంలో నవంబర్ 8 నుంచి 11 వరకు హిందీ బిగ్‌బాస్ హౌస్‌లో అతిథిగా ఉన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులతో జరిగిన చర్చలకు ఆయన మధ్యవర్తిత్వం వహించారు. భిన్న మతాల మధ్య పలు అంశాలపై ఆయన వారధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమానికి స్వామి అగ్నివేష్ మొదటినుంచి సంపూర్ణ మద్దతుగా నిలిచి, ఉద్యమ సందర్భంలో జరిగిన సమావేశాలు, కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. కాలేయ సంబంధిత సమస్యతో ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో చేరి, శరీరంలో కొన్ని అవయవాలు విఫలం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) చెందడంతో కొద్ది రోజులు ఆయన వెంటిలేటర్ పైనే చికిత్స పొందుతూ, 2020 సెప్టెంబర్ 11న శుక్రవారం మృతి చెందారు. ఆధ్యాత్మికం, మత పరమైన అంశాలపై స్వామి అగ్నివేశ్ పలు పుస్తకాలు కూడా రాశారు. రాజీవ్ గాంధీ నేషనల్ సద్భావనా అవార్డు, రైట్ లైవ్లీహుడ్ అవార్డులు ఆయనను వరించాయి.

# జీవవైవిధ్య నెలవులు హిమాలయ పర్వతాలు




పర్వతాలు సహజ ప్రకృతి తావులు. కొండకోనలు అందాలు ఆరబోసే పర్యాటక స్థలాలు. హిమాలయాలు జీవవైవిధ్య నెలవులు. ప్రపంచంలోనే హిమవత్ పర్వతాలు అపార వృక్ష, జంతు సంపదలకు ఆవాసాలుగా పేరు తెచ్చుకున్నాయి. శీతల హిమాలయ మంచు పర్వతాలు వైవిధ్యత కలిగిన జీవావరణ వ్యవస్థలకు ఆవాసాలు. హిమాలయ పర్వత శ్రేణులు విలక్షణ వృక్ష జంతు సంపదలకు (ఫ్లోరా అండ్ ఫానా) సహజ గృహాలు. 2013లో కేదార్‌నాథ్ ప్రాంతంలో జరిగిన ప్రకృతి విలయ మారణహోమం ప్రభుత్వాలకు, ప్రజలకు మంచి గుణపాఠంగా నిలుస్తున్నది. హిమాలయ పర్వతాల ప్రాధాన్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని, వాతావరణ మార్పులను అడ్డుకోవడాన్ని, పర్వతాల, జీవవైవిధ్యతను కాపాడడాన్ని, పరిరక్షణ చర్యల అవసరాన్ని సామాన్య జనాలకు అవగాహన పరచడానికి ప్రతి ఏట 09 సెప్టెంబరున దేశవ్యాప్తంగా "హిమాలయ దినం లేదా హిమాలయ దివస్" పాటించుట 2010 నుంచి ఆనవాయితీగా మారింది. హిమాలయ పర్వత శ్రేణుల సమీపాన ఉన్న ఉత్తరాఖండ్ రాష్ట్రం ప్రత్యేకంగా హిమాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోంది. ప్రఖ్యాత పర్యావరణ పరిరక్షణ యోధుడు, చిప్కో ఉద్యమ (1970ల్లో 09 సెప్టెంబర్‌న ప్రారంభమైన) నేత సుందర్‌లాల్ బహుగుణ 2010లో ప్రారంభించిన హిమాలయ దివస్ ఆనవాయితీని ప్రారంభించారు. పర్వతాలతో పర్యావరణానికి ఉన్న అనుబంధాన్ని ప్రజలకు తెలియపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ మార్గాలను వివరించడానికి ఈ వేదికను వినియోగిస్తున్నారు. 2014 నుంచి ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పాటించుట కొనసాగుతోంది. పర్వత ప్రాంతాలతో అనుబంధాన్ని పెనవేసుకున్న గ్రామీణ గిరిపుత్రులు, ముఖ్యంగా గిరిజన మహిళలు చెట్లను నరకవద్దంటూ వృక్షాలను తమ కుటుంబ సభ్యులుగా భావించి ఆలింగనం చేసుకోవడంతో చిప్కో ఉద్యమం వేగం పుంజుకుంది. హిమాలయ దినం వేదికగా పర్యావరణ నిపుణులు, పరిరక్షణ కార్యకర్తలు, పాలసీ తయారు చేసే సంఘాలు, విద్యావేత్తలు పలు వేదికల మాధ్యమంగా కార్యశాలలు, సెమినార్లు, సమావేశాలు, సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, ఫేయిర్స్ లాంటివి ఏర్పాటు చేస్తూ హిమాలయ పర్వతాలను కాపాడుకోవలసిన అవసరాన్ని ఏకరువు పెడుతున్నారు. హిమాలయ దినం ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ సంఘాలు కూడా ఈ ఉద్యమానికి తోడు నిలవడం ముదావహంగా ఉన్నది. హిమాలయ పర్వతాలు ఆసియా ఖండంలోనే అపూర్వ నీటి వనరులుగా (వాటర్ టవర్స్ ఆఫ్ ఇండియా) నిలుస్తున్నాయి. గంగా, ఇండస్, బ్రహ్మపుత్ర లాంటి జీవ నదుల పుట్టిల్లుగా హిమాలయ పర్వతాలు ప్రాణి కోటికి సేవలు అందిస్తున్నాయి. ఈ నదుల ద్వారా దక్షిణ ఆసియా దేశాల్లో తాగు, సాగు, హైడ్రో పవర్‌లకు నీటిని అందించడం చూస్తున్నాం. ఆసియా ప్రాంత వాతావరణ సానుకూల మార్పులకు ఊతం ఇస్తున్న హిమాలయాలను రక్షించుకోవడంతోనే మన ఆరోగ్యకర జీవనం సుసాధ్యమని తెలుసుకోవాలి. రుతుపవనాల రాక, వాతావరణ మార్పులు, వర్ష రాక, గ్లేసియర్ల సమతుల్యత, ఉష్ణోగ్రత మార్పులు లాంటి అంశాలను హిమాలయాలు నియంత్రించడం అనాదిగా కొనసాగుతున్నది. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రాలుగా (దేవాలయాలు, రుషుల ఆవాసాలు, పర్యాటక కేంద్రాలు) హిమాలయ పర్వతాలు పేరొందాయి. భూతాపం పెరగడంతో హరిత సంపద పలుచబడడం, జీవవైవిధ్యానికి నష్టం కలగడం, హరిత సంపదకు చీడపీడల సమస్యలు రావడం జరుగుతున్నది. స్వార్థ బుద్ధితో విచక్షణారహిత అడవుల నరికివేత, వ్యవసాయం కోసం వృక్ష సంపదను నరికి వేయడం ఫలితంగా నేల కోత, వ్యవసాయ దిగుబడులు తగ్గడం, నదీ జలాల కాలుష్యం, కొండచరియలు విరిగి పడడం, జల జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారడం లాంటి తీవ్ర ప్రభావాలను గమనిస్తున్నాం. మానవులకు, పర్వత వన్య ప్రాణులకు మధ్య సంఘర్షణలు అనాదిగా కొనసాగుతున్నాయి. పర్వత శ్రేణుల్లో స్వేచ్ఛగా మనుగడ సాధించే ఏనుగులు, చిరుతలు, అడవి పందులు లాంటి జంతువుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతున్నది. అశాస్త్రీయ పట్టణీకరణ/గృహ/రోడ్డు/నీటి సరఫరా/పారిశుద్ధ్య వసతుల కారణంగా పర్వతాల పరిరక్షణకు విఘాతం కలుగుతున్నది. పర్వత ప్రాంత జీవజాతులను కాపాడడం, గిరిజనులకు ప్రత్యామ్నాయాలను చూపుతూ అడవుల నరికివేతను కట్టడి చేయడం ప్రభుత్వ పౌర సమాజ చొరవతో నిరంతరం కొనసాగాలి. స్థానిక పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం, ఎకో–టూరిజమ్‌ను ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణ మార్గాలు ప్రచారం చేయడం, గిరిపుత్రుల విలక్షణ సంస్కృతిని కాపాడడం, సుస్థిర జీవనోపాధులను చూపడం, మొక్కలు నాటడం, పర్వత ప్రాంతాలను శుద్ధి చేయడం లాంటి చర్యలు సత్వర అవసరాలని భావించాలి. పర్వత ప్రాంతాల అడవులు/జీవకోటి పరిరక్షణకు ప్రభుత్వాలు సరైనచట్టాలు చేయడంతో పాటు సరిగ్గా అమలైయ్యే విధంగా పాలసీలు చేయాలి. పర్వత ప్రాంతాల్లో నీటి సంరక్షణ, జల కాలుష్య నివారణ చర్యలను చేపట్టాలి. పర్వత ప్రాంతాల జీవ వ్యవస్థలను పూర్తిగా అర్థం చేసుకోవడానికి తగు పరిశోధనలు, పర్యావరణ విద్యను అందుబాటులోకి తేవడం కూడా పెద్ద ఎత్తున జరగాల్సి ఉంది. నేడు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 14వ హిమాలయ దినోత్సవాల్లో పౌర సమాజం స్వచ్ఛందంగా పాల్గొని, ఇప్పటికైన పర్వతాలను కాపాడుకోవడానికి తగు జాగ్రత్తలను తీసుకోవడానికి ముందుకు రావాలి, ఆరోగ్యకర మానవ మనుగడకు పునాదులు వేసుకోవాలి.

# ఆల్‌ఖైదా ఉగ్రదాడికి 23 ఏళ్లు

వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద దాడి జరిగి నేటికి 23 ఏళ్లు గడిచింది. ఈ సంఘటన ద్వారా బిన్ లాడెన్ గురించి ప్రపంచానికి మొత్తం తెలిసింది. అయితే కార్యాన్ని తన చేతుల మీద నిర్వహించిన వ్యక్తి లాడెన్ కాగా దీనికి సూత్రధారి మాత్రం వేరే ఉన్నాడు. 2001 సంవత్సరం సెప్టెంబరు 11న మంగళ వారం ఉదయం 8.45కు అమెరికా దేశంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన లాడెన్ టీమ్ జరిపిన దాడులను చరిత్ర అంత త్వరగా మరవ లేదు. ప్రపంచ దేశాలన్నీ ఒక్కసారిగా ఈ ఘటన కారణంగా ఉలిక్కి పడ్డాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలపై ఆల్‌ఖైదా పక్కా వ్యూహంతో జరిపిన దాడులవి. ఆ రోజు ఉదయం 10 మంది ఆల్‌ఖైదా తీవ్రవాదులు.. వాణిజ్య సేవలందించే నాలుగు ప్రయాణికుల జెట్ విమానాలను దారి మళ్లించారు. హైజాకర్లు రెండు విమానాలను న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్(ప్రపంచ వాణిజ్య సంస్థ)కు చెందిన జంట సౌధాలను ఢీ కొట్టించారు. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలకు చెందిన వారే ఈ ఘటనకు పాల్పడినట్లు తర్వాతి కాలంలో గుర్తించారు. ఈ బృందానికి అప్పటి ఆల్‌ఖైదా నాయకుడు ఓసామా బిన్ లాడెన్ నేతృత్వం వహించారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన దాడి ఘటనలో ప్రయాణికు లందరూ, భవనాల్లో పనిచేస్తున్న అనేక మంది ఇతరులు దుర్మరణం పాలయ్యారు. రెండు సౌధాలు(భవనాలు) అందరూ చూస్తుండగానే గంటల వ్యవధిలో కుప్పకూలి పోయాయి. సమీపంలోని భవనాలు ధ్వంసం అవడం, మరికొన్ని పాక్షికంగా దెబ్బతినడం జరిగింది. మూడో విమానాన్ని హైజాకర్లు వాషింగ్టన్ డీ సీ కి వెలుపల ఉన్న ఆర్లింగ్టన్, వర్జీనియాలోని పెంటగాన్ పైకి వదిలారు. నాలుగో విమానాన్ని అందులోని కొందరు ప్రయాణీకులు మరియు విమాన సిబ్బంది తిరిగి దానిని నియంత్రించే ప్రయత్నం చేసినప్పుడు, గ్రామీణ పెన్సిల్వేనియా లోని షాంక్స్ విల్లేకి సమీపంలో ఉన్న ఒక మైదానంలో అది కుప్ప కూలింది. దీనిని హైజాకర్లు వాషింగ్టన్ డీ సీ వైపుకు మళ్లించారు. విమానాల్లో ప్రయాణించిన ఏ ఎక్కరూ ప్రాణాలతో బయట పడలేదని వార్తా సంస్థలు నివేదించాయి. 2001 సెప్టెంబరు 11 దాడుల్లో 2763 మంది బాధితులు, 19 మంది హైజాకర్లు మరణించారు. న్యూయార్క్ ప్రభుత్వారోగ్య శాఖ నివేదిక ప్రకారం, జూన్ 2019 నాటికి అగ్నిమాపక దళ సిబ్బంది మరియు పోలీసులు సహా రక్షణ చర్యల్లో పాల్గొన్న 836 మంది మరణించారు. రెండు భవనాల్లో దుర్మరణం పాలైన మొత్తం బాధితుల్లో 343 మంది అగ్నిమాపక దళ సిబ్బంది, 23 మంది న్యూయార్క్ నగర పోలీసులు, 37మంది పోర్ట్ అథారిటీలకు చెందిన పోలీసు అధికారులు ఉన్నారు. ఇంకా పెంటగాన్ భవనంపై జరిగిన దాడుల్లో అమెరికన్ ఎయిర్ లైన్స్ కు చెందిన 64 మంది, భవనాన్ని ఢీ కొన్న అమెరికన్ ఎయిర్ లైన్స్ ఫ్లయిట్ లోని 77 మందితో సహా 189 మంది ప్రాణాలు కోల్పోయారు. పెన్సిల్వేనియాలో కుప్ప కూలిన ఫ్లయిట్ లోని 44 మంది ప్రాణాలు అనంత వాయువులలో కలిసి పోయాయి. మరణించిన వారిలో అత్యధికులు సాధారణ పౌరులే. వారిలో 78 కి పైగా ఇతర దేశాలకూ చెందిన వారున్నారు. సెప్టెంబర్ 11 దాడుల కుట్ర వెనుక ప్రధాన సూత్రధారి ఖలీద్ షేక్ మహ్మద్. 1996లో అతను తన వ్యూహాన్ని ఒసామా బిన్ లాడెన్‌కు వివరించాడు. ఆ సమయంలో, బిన్ లాడెన్ మరియు అల్ ఖైదాలు మార్పు దశలో ఉన్నాయి. సూడాన్ నుంచి తిరిగి ఆఫ్ఘనిస్తాన్‌కు మకాం మార్చు కున్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి


## పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




మంగళవారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ చందంపేట మండల కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ....భూమి, భుక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందు ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని. తెలంగాణలో నైజాంకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం అగ్నికణంగా మారిందని అన్నారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ అమరత్వం, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,మగ్దూం మొయినుద్దీన్ పిలుపుతో ప్రజలంతా నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. దొరలు, భూస్వాముల లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. నాడు నైజాంకు తొత్తులుగా ఉన్నవాళ్లే నేడు బీజేపీ ముసుగులో మతంరంగు పులిమితే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. సెప్టెంబరు 17ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 11 నుంచి 17 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్బంగా దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 13న డిండి మండలం నుండి ప్రారంభం అయ్యి 16న చింతపల్లి మండలంలో ముగుస్తుంది చందంపేట మండలం లో 15వ తేదీన జాత కార్యక్రమం జరుగుతుంది అని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సిపిఐ అమరవీరుల స్మారక స్తూపాలకు నివాళులుఅర్పిస్తూ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,మండల సహాయ కార్యదర్శి మోగిల్లా వెంగలయ్య, మండల కార్యవర్గ సభ్యులు గుమ్మకొండ శేఖర్ రెడ్డి,బడేటి కిష్టయ్య,పెరుమాండ్ల లాలయ్య, మారెడ్డి కృష్ణ రెడ్డి, రామావత్ దేవీలాల్, రామావత్ శంకర్, కూరాకుల బిక్షమయ్య, బయ్యా హన్మంత్ తదితరులు ఉన్నారు

# బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ వర్థంతి వేడుకలలో పాల్గొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములపై గర్జించిన %-%సివంగి%-%చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు అని గుర్తు చేశారు.ఆధిపత్య వాదం ఎక్కు పెట్టిన ఆయుధం, అన్యాయాన్ని నిలదీసిన వీరవనిత, వివక్షత పై చైతన్య పోరాడిన యోధురాలు అని ఆయన తెలిపారు.దొరతనము ఎదిరించి వీరత్వం, భూస్వాములపై గర్జించిన సివంగి అని కొనియాడారు.ఆకలికి అతి చేరువైన చాకలి కులంలో పుట్టి చీమల శతక చేతి వృత్తి దారులు అరిగొస పడుతున్న కాలంలో భూస్వాములు పటేళ్లు పట్వారీల కాళ్ల కింద నలిగిపోతున్న వర్గాల కు పోరాట మార్గం చూపిన ఆశాదీపం అని,ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆడ పిల్లల మీద అత్యాచారాలను ప్రతిఘటించాలని అన్నారు.ప్రతి ఆడబిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు బాబా,చంద్రమౌళి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మండల అధ్యక్షుడు జెల్ల రేణు గౌడ్,ఇలియస్ పటేల్,ఆఫ్రోజ్,మేడం రాములు, వాడిత్య బాలు,గందూరి లక్ష్మణ్, ఎస్.కె జమిర్ బాబా, పగిడిమర్రి సతీష్,లెండల లక్ష్మీకాంత్,లోకేష్,శివ,తదితరులు ఉన్నారు.

## ఆశ్రయ్ ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో వినికిడి పరికరాలు, ఎల్ఈడి టీవీ పంపిణీ




**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్** హైదరాబాదుకు చెందిన ఆశ్రయ్ ఆకృతి ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ వారు స్థానిక సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలలో 20 మంది చెవిటి విద్యార్థులకు వినికిడి పరికరాలను మంగళవారం అందజేశారు. ఈ పాఠశాలకు 65 ఇంచుల సోనీ ఎల్ఈడి టీవీ ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఆశ్రయ్ ఆకృతి సంస్థ నిర్వాహకులు డి పి కే బాబు ఆర్థిక సహాయంతో ఏడు రాష్ట్రాలలో గల 150 మూగ, చెవిటి పాఠశాలలను ఎంచుకొని వారికి కావలసిన పరికరాలు సామాగ్రిని సమకూరుస్తున్నామన్నారు. ఈరోజు 20 మంది విద్యార్థులను పరీక్ష చేసి వారికి ఆరు లక్షల రూపాయల విలువ గల వినికిడి పరికరాలను అందజేశామన్నారు . లక్ష రూపాయల విలువచేసే టీవీని బహుకరించామన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని, ఏడు రాష్ట్రాలలో మా సంస్థలో 400 మంది సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు భాస్కర్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు వినికిడి పరికరాలు, టీవీ అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అబ్దుల్ రహీం, జయంత్, ఏరుకొండ రాము, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్, సైదా నాయక్, విక్టోరియా రాణి ,కవిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంబాల ఆదిత్య మృతి బాధాకరం

**మృతుడి కుటుంబాన్ని పరమర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ,సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** దేవరకొండ మండల పరిధిలోని కొండభీమన పల్లి గ్రామానికి చెందిన పంబాల ఆదిత్య రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబాన్ని పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**పలు గణేష్ విగ్రహల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో 14వ వార్డులో పలు గణేష్ విగ్రహల వద్ద మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు బాబా,చంద్రమౌళి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,ఇలియస్ పటేల్,ఆఫ్రోజ్,వాడిత్య బాలు,గండూరి లక్ష్మణ్, ఎస్ కె బాబా,పగిడిమర్రి సతీష్,లెండల లక్ష్మీకాంత్,రమేష్,తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడుఉద్యమాలు నిర్మించాలి

**ఐలమ్మ వర్ధంతి వేడుకలలో సిపిఐ మండల నాయకులు**



**మంచాల, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు సిపిఎం పార్టీ అధ్వర్యంలో మంచాల మండల కేంద్రము లోని ఐలమ్మ విగ్రహానికి సిపిఐ మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ నాయకులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ నాడు భూమి కోసం,భుక్తి కోసం,పెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాటి దొరలు, భూస్వాముల, రజాకారుల గుండాలపై తెగువతో చాకలి ఐలమ్మ పోరాటం చేసిందని అన్నారు. ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడు సామాన్య ప్రజల హక్కులను హరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా పోరాటాలు నిర్మిస్తేనే చాకలి ఐలమ్మ కు అందించే నిజమైన నివాళులని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడ్డం శంకర్, రాములు, ఒగ్గు ప్రభాకర్, గడ్డం సంజీవ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**పలు గణేష్ విగ్రహల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో 14వ వార్డులో పలు గణేష్ విగ్రహల వద్ద మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు బాబా,చంద్రమౌళి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,ఇలియస్ పటేల్,ఆఫ్రోజ్,వాడిత్య బాలు,గండూరి లక్ష్మణ్,%ూఖ%. జమిర్ బాబా,పగిడిమర్రి సతీష్,లెండల లక్ష్మీకాంత్,రమేష్,తదితరులు ఉన్నారు.

## పేదలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తా - ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై,అర్హులైన 10మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి%ు%షాది ముబారక్ చెక్కులను అందజేసిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ లినేనావత్ బాలు నాయక్, ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు. దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం ముఖ్యంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తహసీల్దార్ సంతోష్ కిరణ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్,మాజి మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్,మాజి పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,కౌన్సిలర్ సైదులు,యువజన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరమర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మండల పరిధిలోని కొండభీమన పల్లి గ్రామానికి చెందిన పంబాల ఆదిత్య గారు రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళు లర్పించి,బాధిత కుటుంబాన్ని పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి





**జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ శశాంక, హాజరైన పలువురు నాయకులు**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రంగారెడ్డి జిల్లాకలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్, రజక సంఘం ప్రెసిడెంట్ ఎ. ఆంజనేయులు, జిల్లా రజక సంఘం ప్రెసిడెంట్ ఎమ్. అజయ్, బి. సి. ఫ్రంట్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులకి ఆ హక్కు ఉంది

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్** కొండ మల్లేపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కొండ మల్లేపల్లి పాత బజార్ సిపిఎం 2వ శాఖమహాసభల సందర్భంగా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుల కంబాలపల్లి అనంద్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరణ చేస్తూ ముస్లిం రాజుకు హిందువులకు జరిగిన పోరాటం అంటూ విమోచన దినమని అంటున్నారు ఇది ముమ్మాటికి పచ్చి అబద్ధం అన్నారు. నిజంగా మీరు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులైతే మీఉనికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రతి గ్రామంలో ఏ ఆనవాళ్లు కూడా లేవు సాయుధ పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులు వాళ్ల సమాధులు వాళ్ళ స్తూపాలు ఏ గ్రామానికి వెళ్లినా బహిరంగంగా కనిపిస్తాయి కానీ ఈరోజు చరిత్రను వక్రీకరణ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి అబద్ధాలు ఆడటం తగదని హితవు పలికారు. గత పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణలో లబ్ధి పొందడానికి రజాకారు సినిమాను విడుదల చేసినారు. కాశ్మీర్ ఫైల్స్ కేరళ స్టోరీ అంటూ నానా రకాలుగా పాటుపడిన పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పి 240 సీట్లకే పరిమితం చేసినారన్నారు. కూటమిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఇప్పటికైనా మీరు కనులు తెరిచి



వాస్తవాలు మాట్లాడితే చరిత్ర మిమ్ములను క్షమిస్తుందని అన్నారు. ఈనెల 17 వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధ రైతాంగ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాము కాబట్టి తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాన్ని వక్రీకరణ చేయటం సిగ్గుచేటని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ఉత్సవాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ శాఖ మహాసభలో అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా మోగిళ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు జి. రమాదేవి, జి. శంకర్, ఎస్. తిరుపతమ్మ, జాగటి చెన్నమ్మ, సుజాత,రాంబాబు, లక్ష్మి అను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న నాయకులు చింతపల్లి మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి చౌరస్తాలో వెలగని ఆకాశ దీపాలు







**నెల రోజులుగా చీకటి చింత తీరడం లేదు**


**రాత్రి సమయంలో ప్రయాణికులకు క్షణక్షణ గండంగా మారింది**

**చింతపల్లి సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్- హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన కొన్ని హైమాస్ట్ లైట్లు వెలుగక ప్రజలు, వాహనదారులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తున్నారు. చింతపల్లి పాత ఊర్లోకి వెళ్లే దారిలో అంబేద్కర్ విగ్రహం వెనుక వైపు రహదారి ఇరువైపులా చిరు వ్యాపారులైన పూల బండ్లు, పండ్ల బండ్లు, డబ్బా కొట్లు, కూరగాయలు, బట్టలు తదితర వ్యాపారాలు మండలం నలుమూలల నుండి వచ్చి వ్యాపారం నిర్వహించి సాయంకాలం ఏడు లేదా ఎనిమిది గంటల సమయంలో వ్యాపారాలు ముగించుకొని వెళ్ళిపోతుంటారు. అంబేద్కర్ విగ్రహానికి వెనుక వైపు ఉన్న హైమాస్ లైట్ వెలుగక తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, చీకటిలో వ్యాపారాలు చేసుకోలేకపోతున్నామని, నెల రోజులకు పైగా ఈ లైటు తో పాటు హైదరాబాద్ రోడ్డు ప్రధాన రహదారిపై ఉన్న ఆకాశదీపాలు కూడా వెలగడం లేదని రహదారిపై ప్రయాణిస్తున్న భారీ వాహనాలు, బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారిందనిదని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చొరవ తీసుకొని ఆకాశ దీపాలను పునరుద్ధరించాలని చిరు వ్యాపారులు, కిరాణ వ్యాపార సముదాయాల యజమానులు, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు కోరుతున్నారు.

## బీజేపీ గెలుస్తేనే ఈ దేశం క్షేమం

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హజరయ్యారు. రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే. పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీ నే. తెలంగాణలో రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న పార్టీ బీజేపీ. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో బీజేపీ కీ సైతం అన్నే సీట్లు వచ్చాయి. వికారాబాద్ జిల్లా గురించి గతంలో ఉన్న నాయకులు అనేక మాటలు మాట్లాడింద్రు అభివృద్ధి మాత్రం చేయలే. రఘునందన్ హైడ్రా గురించి మాట్లాడితే రేవంత్ రెడ్డి కి సపోర్ట్ చేస్తుండని సన్నాయి నొక్కులు నొక్కుతూంద్రు నేను ఎవరికీ వత్తాసు పలకను.... దేశం కోసం ధర్మం కోసం మాట్లాడతా నని అన్నారు. తెలుగు భాష గురించి అమెరికా లో మాట్లాడుతుంటాడు... ఈయనకు ఎలాగో మాట్లాడడంరాదు ...ఎవడు రాసిచ్చిండో నని చూస్తే శాంపిట్రోడో అనేటోడు రాసించిండు. దేశాన్ని పాలించిన తాతకు తెలియదు...

## తిప్పర్తి సురేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



దేవరకొండ మండల పరిధిలోని తెలుగు పల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,అందరి అభిమాన నాయకులు క్రీ"శే. శ్రీ తిప్పార్తి సురేష్ రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, క్రీ"శే. శ్రీ తిప్పార్తి సురేష్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి,కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వారి సేవలను కొనియడిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి,లోకసాని కృష్ణయ్య, నాగభూషణం, వేమన్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీలు జాని యాదవ్,భవాని పవన్ కుమార్,పార్వతి చందు నాయక్,బిక్కు నాయక్, రేఖ శ్రీదర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్లు సంజీవ రెడ్డి, ముక్కమల్ల వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, %ూాజం% చైర్మన్లు జాలె నర్సింహా రెడ్డి,శ్రీశైలం యాదవ్, వేణుదర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, రూక్మ రెడ్డి, దేవేందర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ,గ్రామ నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్** తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా రజకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం కొండమల్లేపల్లి స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అరటి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడినయోధురాలు చాకలి ఐలమ్మ అని,తొలి తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మది కీలకపాత్ర అని, నేటి సమాజంలో ప్రతి మహిళ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్,అందుగుల వెంకటేష్, రజక సహకార సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు,రజక సంఘం నాయకులు భూతరాజు యాదయ్య, లింగం,శ్రీను,ఆంజనేయులు,యాదయ్య,నాగరాజు,అంజన్ కుమార్, వట్టికోటి సాయమ్మ,కమ్మంపాటి రమణమ్మ,భూతరాజు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


## పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి.



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 10(శాసన సభ :** మున్సిపాలిటీ పరిధి తొర్రూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల నిర్మాణంపై డీఈవోతోఫోన్ లో మాట్లాడారు మాట్లాడారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం, టాయిలెట్స్ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే ఆదేశాలిచ్చారు. అనంతరం ఎల్లమ్మగుడి వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

**విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీటిసి మాస మంజుల భాస్కర్.**





**చింతపల్లి, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం వీటి నగర్ పట్టణంలో మాస భాస్కర్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన మండపంలో కొలువుదీరిన గణపయ్యకు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా మంగళవారం నాడు పాండ్యాజి పంతులు వేదమంత్రాల సాక్షిగా బొజ్జ గణపతికి తన కుటుంబ సభ్యులతో కలిసి మాజీ జెడ్పీటిసి మాస మంజుల భాస్కర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉండ్రాళ్ళ పాయసం, భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో సాయి రుద్ర యూత్ సభ్యులు తిరుమల్ రెడ్డి, రత్నాల వేణు, పండు, నరేష్, హరిక్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పట్నంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు





**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ సామెల్**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కామ్రేడ్ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ.సామేలు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ తెలంగాణ పేరును చరిత్ర పుట్టలో శిలాక్షరాలుగా మార్చిన వీర తెలంగాణ సాయుధ పోరాట సమరానికి ఆంధ్ర మహిళా సంఘం ఇచ్చిన పిలుపుతో ఐలమ్మ అలాంటి పోరాటంలో ఒక మహిళ ధ్రువతారగా వెలిగిందన్నారు. విస్నూరి దొర ఏల్బడి లో ఉన్న మల్లెపల్లి ముక్తేదార్ కొండలరావుకు చెందిన ఊరుచెరువు కింది భూమిని ఐలమ్మ కుటుంబం కౌలుచేసుకుంటూ జీవించిందని, వెట్టి చాకిరికి దొరలు నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కార్యక్రమాలు విస్తరిస్తున్న కాలమది. 1944లో భువనగిరిలో జరిగిన సంఘం మహాసభల పిలుపుతో ఉత్సాహం పొందిన పల్లెలు సంఘం నీడన సంఘటితమవుతున్నాయి ఈ కార్యక్రమంలో పాలకుర్తిలోని ప్రజలు ఒకటి అయ్యారు జీడి. సోమయ్య నేతృత్వంలో ఆంధ్ర మహాసభ శాఖ ఏర్పడింది. భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభకు సైతం సంఘం అండతో నిరక్షరాస్యులు చైతన్యవంతులయ్యారు. ఐలమ్మ తన ఇంటిలో సంఘ కార్యక్రమాల కోసం తన ఇంటినే ఇచ్చింది. చాకలి వృత్తి వద్దనుకొని ఆత్మగౌరవంతో బతకాలని భావించి చిట్యాల ఐలమ్మ నరసయ్య దంపతులతో పాటు కొందరు దళితులు. దూదేకుల ఖాసింలు ఏళ్లుగా సాగు చేసుకున్న భూమిని స్థానిక పూజారి వెంకటరమణకు ఇనాముగా రాసిచ్చే కుట్ర చేశారు దొరలు. వెంటనే విషయం తెలుసుకున్న జనం ఇది సరైన పద్ధతి కాదని పూజారిని హెచ్చరించగా భూస్వాములు అండతో స్థానిక పోలీస్ పటేల్ శేషగిరిరావు గుండాలను దింపి సంఘం కార్యకలాపాలకి దాడికి యత్నించారన్నారు. ప్రతి వ్యూహంతో సిద్ధమైన సంఘ సభ్యులు ఒడిసెల రాళ్లతో సమరానికి సై అన్నారు. గుండాలు అక్కడనుండి పారిపోయారు దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి స్వయంగా రంగంలో దిగి ఐలమ్మ ఇతర పేదలు సాగు చేసుకున్న భూమిలో కోతకొచ్చిన పంటను తీసుకురమ్మని తన మనుషులను పంపాడు. ఆ కుట్రలన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధమై ఉన్న సంఘం నేతలు ప్రజా దండును కూడగట్టారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతంలో పోరాటానికి నేతృత్వం వహించిన యోధుడు కామ్రేడ్. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చకిలం .యాదగిరిరావు వంటి నేతలు స్వయంగా పాల్గొని ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు. దొర మనుషులను తన్ని తర్మినారు. పేదల పంటను కాపాడి పేదల ఇళ్లకే చేర్చారు .చమట మాది. చేను మాది. పంట మాది. పలం మాది. మా బతుకులపై మీ పెత్తనం ఏందని దోపిడి దొరలకు ఎదురు తిరిగి వీర వనితగా నిలచిన మన ఐలమ్మ పోరాటం చిట్టెలుక పోరాటముగా వక్రీకరించే మనువాద బిజెపి నాయకులు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో 4,000 మంది మరణించారు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉంది నేటి పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటం ద్వారా పేదలు సాధించుకున్న భూములను ప్రజల నుండి గుంజుకుంటున్నది మీ ప్రభుత్వాలే కావా అని ప్రశ్నించారు వీరనారి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిస్తూ ఐలమ్మ కు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సిహెచ్. జంగయ్య,టౌన్ కార్యదర్శి సి. హెచ్ ఎల్లేశ,మండల నాయకులు ఏ. వెంకటేష్, సిహెచ్. బుగ్గరాములు, బి. యాదగిరి, సిహెచ్. నరసింహ్మా, సిహెచ్. ముసలయ్య, మస్కు. చరణ్, పి. కృష్ణ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# పోలీసు సిబ్బంది అవగాహనపై కమిషనర్ సమీక్ష



**సిద్దిపేట :** షీటీమ్ భరోసా సెంటర్ సిబ్బందికి..నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, సమీక్ష నిర్వహించారు.పిల్లల మహిళల రక్షణకు పెద్దపీట వేయాలిట్స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి. హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి నాయక మండపాలపై ఉదయం సాయంత్రం ప్రత్యేక నిఘా నిఘా పెట్టి ఇవిటిజింగ్ జరగకుండా చూడాలి.మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీటీమ్, భరోసా, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ ఎస్ఓపి ప్రకారం విధులు నిర్వహించాలి, మహిళలకు, ఆడపిల్లలకు షీ టీం రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఐలమ్మకు నిజమైన నివాళి



చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్లో మంగళవారం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన చారిత్రిక ఉద్యమంలో 4వేల మంది అసువులు బాశారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. దున్నేవానికి భూమి అనే నినాదం ప్రారంభమైందని, ప్రభుత్వాలు చట్టం చేశాయని, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా భూమి హక్కులు సాధించుకున్నారని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధపోరాట వార్షికోత్సవాలు నిర్వహించాలని కోరారు. వీరనారి చాకలి ఐలమ్మ పాలకుర్తి గ్రామంలో విసునూరు దొరకు వ్యతిరేకంగా తన కౌలు భూమి రక్షణ కోసం ఆంధ్ర మహాసభలో చేరి, విస్నూరు దొరకు వ్యతిరేకంగా వీరోచితంగా కమ్యూనిస్టు పార్టీ సహకారంతో పోరాడిరదని, ఐలమ్మ పోరాటం పేద ప్రజలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి పాలకులు ఆనాడు సాధించినటువంటి భూసంస్కరణల చట్టాన్ని 70 ఏళ్ల కాలంలో తుంగలో తొక్కారని విమర్శించారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తున్నాయని, దీనితో అన్ని తరగతుల ప్రజలు కుదేలు అయిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు, నూతన ఆర్థిక విధానాల వల్ల యాంత్రీకరణ పెద్ద ఎత్తున వృత్తి పనుల్లోకి వచ్చిందని, మార్కెట్ మాయాజాలంలో వృత్తులన్నీ దెబ్బతింటున్నాయని, వీటికి ప్రత్యామ్నాయంగా అన్ని వృత్తుల వారికి ఆధునిక శిక్షణ ఇచ్చి.. ఆధునిక పరికరాలు అందించి, వీటిపై ఆధారపడి జీవించే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నేటికీ తెలంగాణ ప్రాంతంలో బడుగు బలహీనవర్గాల పైన అణచివేత, దోపిడీ సాగుతుందని, వీటికి వ్యతిరేకంగా ఐలమ్మ ఆశయ సాధన కోసం సిపిఎం పోరాడుతుందన్నారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు బండి పద్మ, పారుపల్లి రజీ?న్సీ, పిన్నింటి రమ్య, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఆర్.ప్రకాష్ నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్.కె.వి.ఎ.మీరా, నర్రా రమేష్, కత్తుల అమరావతి, మెరుగు రమణ, బాగం అజిత, బేగం, బీబీ, పగడాల నాగేశ్వరరావు, మల్లిఖార్జున్‌రెడ్డి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం

**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత-సురేష్**



**జగిత్యాల :** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం అనిజిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ అన్నారు..జగిత్యాల రూరల్ మండల మోరపెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికిజిల్లా పరిషత్ తోలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూభూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎదురించి కొట్లాడిన చాకలి ఐలమ్మ ధీరత్వం మహిళలందరికీ స్ఫూర్తి దాయకం అని తెలిపారు..బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా ఆమే జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేశారన్నారు...ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని తెలిపారు.తెలంగాణ ధీరత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన దీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు...ఐఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు కమలాకర్ రావు,పడిగేల గంగా రెడ్డి,బోలిశెట్టి గంగారెడ్డి,తిరుపతి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్,రూరల్ మండల యూత్ అధ్యక్షుడు సదానందం,చలిగల్ గ్రామశాఖ అద్యక్షులు పూదరి శ్రీనివాస్,రూరల్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాలే చందు,రజక సంఘం నాయకులు లింగన్న, బక్కన్న,గంగన్న,భూమరాజం,రజక సంఘం కులసభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**




**జగిత్యాల :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.. ల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం రోజున పెగడపల్లి మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ.పి.ని చెక్ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఇన్ పేషంట్ మరియు ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్లను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల పనితీరు ఎలా ఉంది అని అడిగారు.ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. తర్వాత స్టాక్ రిజిస్టర్ ప్రకారం మందులు నిల్వలు ఉన్నాయా లేదా అని చూశారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులందరూ అందుబాటులో ఉండి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నోనిపల్లి నాగర్ దొడ్డ ముంపు గ్రామాల ప్రజలకు అత్యవసర ఆర్థిక సహాయం అందించాలి.



మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విన్నవించినగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి..

హైదరాబాద్రప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గద్వాల ప్రాంతంలోని చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి గ్రామాల ముంపు ప్రాంతాలు పూర్తిగా వరదనీటిలో మునిగిపోయాయి. వరదనీరు ఇళ్లల్లోకి చేరుకున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వీరికి కేటాయించిన పునరావాస కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు వీరికి అత్యవసర సహాయ కింద తక్షణ ఆర్థిక సాయం అందజేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. హైదరాబాద్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముంపు గ్రామాల సమస్యలపై మంత్రికి విన్నవించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలతో చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి ప్రాంతాలు పూర్తిగా వరదనీటితో నిండిపోయింది. అక్కడ నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు ఆర్ఆర్ సెంటర్ల కు వెళ్లి నివసించడానికి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ముంపు ప్రాంతాల నుంచి ఆర్ ఆర్ సెంటర్ కు వెళుతున్న ప్రజలకు అత్యవసర ఆర్థిక సహాయం చేయాలని కోరారు దీనికి ఇరిగేషన్ మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.




# గేమ్ ఛేంజర్ పోరాటాలు..

ఇంకా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనప్పటికీ గేమ్ ఛేంజర్ డిసెంబర్ 20 రాబోతున్న సంగతి డిస్ట్రిబ్యూటర్ వర్గాలతో పాటు అభిమానులకూ క్లారిటీ వచ్చేసింది. రెండో ఆడియో సింగల్ ఈ నెలలోనే విడుదల చేయబోతున్న నేపథ్యంలో ఇకపై ప్రమోషన్ల స్పీడ్ పెంచేందుకు దిల్ రాజు పక్కా ప్లాన్ తో ఉన్నారట. జనక అయితే గనక తమ ఇంటి బ్యానర్ నుంచే వస్తోంది కాబట్టి దాన్ని కొంచెం ప్రమోట్ చేసుకుని ఆ తర్వాత పూర్తి ఫోకస్ చరణ్ మూవీ మీదే పెట్టబోతున్నట్టు సమాచారం. ప్రస్తుతం దర్శకుడు శంకర్ నేతృత్వంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. దసరాకి టీజర్ వచ్చే సూచనలున్నాయి. ఇదిలా ఉండగా అందరూ అనుకుంటున్నట్టు గేమ్ ఛేంజర్ కేవలం పొలిటికల్ థ్రిల్లర్ మాత్రమే కాదని అంతర్గత లీక్స్ సమాచారం. మతిపోయే రేంజ్ లో భారీ యాక్షన్ బ్లాక్స్ ఉన్నాయని తెలిసింది. పూణే ట్రైన్ ఫైట్ వాటిలో ఒకటి కాగా 500 మందితో చిత్రీకరించిన క్లైమాక్స్ లో ఓ రేంజ్ మాస్ ఎలివేషన్స్ ఉంటాయని అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే మగధీర టైపు లో 1200 జూనియర్ ఆర్టిస్టులతో తలపడే ఫైట్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనట. ఈ ఒక్క పోరాటానికి 15 కోట్లకు పైగా బడ్జెట్ తో పాటు దీని షూట్ కే నెల రోజులు పట్టిందని అంటున్నారు. ఇంతకన్నా ఫ్యాన్స్ కోరుకునేది ఏముంది. ఈ లెక్కన గేమ్ ఛేంజర్ అంచనాలకు మించి అనే క్లారిటీ అయితే వస్తోంది. ఇప్పటిదాకా జరగండి జరగండి లిరికల్ సాంగ్, రెండు పోస్టర్లు తప్ప ఈ ప్యాన్ ఇండియా మూవీ నుంచి ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ రాలేదు.



# స్టార్ వారసుడి దర్శకత్వంలో సందీప్ కిషన్

కోలీవుడ్ స్టార్ విజయ్ వారసుడు జేసన్ విజయ్ నటన కంటే దర్శకత్వం వైపే మొగ్గు చూపుతున్నాడు. ఈ విభాగంలో ఋజువు చేసుకున్నాక హీరోగా ట్రై చేస్తాడేమో చూడాలి.ది గ్రేటెస్ట్ అఫ్ ఆల్ టైంతో పాటు ఇంకొక్క సినిమా చేసి పూర్తి స్థాయి రాజకీయాల వైపు వెళ్లాలని నిర్ణయించుకున్న తండ్రి అభిమానులు స్క్రీన్ మీద కొరత ఫీలవ్వకూడదంటే జేసన్ ఎంట్రీ ఇవ్వాలి. కానీ ఇతను డైరెక్షన్ అంటూ రూటు మార్చడంతో ఫ్యాన్స్ ప్రస్తుతం అయోమయంలో ఉన్నారు. స్క్రిప్ట్ పనులు పూర్తి కావొస్తున్న ఈ మూవీకి లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం.ఇందులో హీరోగా సందీప్ కిషన్ దాదాపు లాకైనట్టు కోలీవుడ్ టాక్. ఇటీవలే రాయన్ పెర్ఫార్మన్స్ తో అక్కడి ప్రేక్షకులకు బాగా దగ్గరైన మన తెలుగు కుర్రాడికి ఆఫర్లు బాగా వస్తున్నాయి. మానగరం నుంచి కెప్టెన్ మిల్లర్ దాకా రెగ్యులర్ గా తమిళ ఆడియన్స్ కి కనిపిస్తున్నప్పటికీ రాయన్ తెచ్చిన ఇమేజ్ వేరు. జేసన్ విజయ్ రాసుకున్న కథకు ఇతను న్యాయం చేయగలడని భావించి సంప్రదింపులు జరిపినట్టు తెలిసింది. అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు కానీ జేసన్ మాత్రం ఫిలిం మేకింగ్ కి సంబంధించిన పలు విషయాలను సీరియస్ గా స్టడీ చేసే పనిలో ఉన్నాడు. గోట్ రూపంలో గత కొన్నేళ్లలో ఎన్నడూ చూడని డిజాస్టర్ ని ఖాతాలో వేసుకున్న విజయ్ తమిళనాడు, ఓవర్సీస్ లో మంచి వసూళ్లు రాబట్టి కొంత ఊరట కలిగించాడు. త్వరలో డెబ్యూ చేయబోయే జేసన్ విషయాల్లో జోక్యం చేసుకోడనే టాక్ ఆల్రెడీ ఉంది.



# సప్తసాగరాల భామకు ఎనర్జిటిక్ అవకాశం

కన్నడలో మంచి అంచనాల మధ్య విడుదలై విజయం సాధించిన సప్తసాగరాలు దాటి సైడ్ ఏ, బిలు తెలుగులో ఆ స్థాయి విజయం నమోదు చేయనప్పటికీ కంటెంట్ పరంగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.వాటిలో హీరోయిన్ గా నటించిన రుక్మిణి వసంత్ కు టాలీవుడ్ లోనూ ఫ్యాన్స్ ఏర్పడ్డారు. హొమ్లీ లుక్స్ తో పాటు చక్కని నటన కాంప్లిమెంట్స్ తీసుకొచ్చింది. ఆ తర్వాత తెలుగులో పలువురు దర్శకులు నటింపజేయాలని చూశారు కానీ వర్కౌట్ కాలేదు. అనుదీప్ దర్శకత్వంలో రవితేజ హీరోగా ప్రాజెక్టు ముందుకెళ్లి ఉంటే అందులో ఉండేది కానీ అది జరగకపోవడంతో డెబ్యూ ఆగిపోయింది. తాజాగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ తో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ మహేష్ బాబు దర్శకత్వంలో రాబోయే ఎంటర్ టైనర్ లో తననే ఫైనల్ గా లాక్ చేసుకున్నట్టు సమాచారం. ఇంకా అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు కానీ దాదాపుగా ఫిక్సైనట్టే. డబుల్ ఇస్మార్ట్ ఇచ్చిన షాక్ కి మౌనంగా ఉన్న రామ్ ఇంకా కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టలేదు. మేకోవర్ చేసుకుని సిద్ధంగా ఉన్నాడు. ఈసారి అక్కర్లేని మాస్ జోలికి వెళ్లకుండా వినోదానికి పెద్ద పీఠ వేస్తూ మహేష్ బాబు చెప్పిన స్టోరీ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. మైత్రి మేకర్స్ దీని మీద మంచి బడ్జెట్టే పెట్టబోతున్నారని సమాచారం. ఇక రుక్మిణి వసంత్ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. విజయ్ సేతుపతి ఏస్ విడుదలకు రెడీ అవుతుండగా కెజిఎఫ్ నిర్మాతల బఘీరా నిర్మాణంలో ఉంది. శివరాజ్ కుమార్ భైరతి రణగల్ తో పాటు శివ కార్తికేయన్ మరో మూవీలో జోడిగా నటిస్తోంది.



# రక్తంతో సముద్రమే ఎరుపెక్కిన కథ..

## స్టన్నింగ్‌గా జూనియర్ ఎన్టీఆర్ దేవర పార్ట్ 1 ట్రైలర్

గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో సందడి చేయనుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది మూవీ టీం. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ రానే వచ్చింది. అసలెవరు వాళ్లంతా.. కులం లేదు.. మతం లేదు.. భయమే లేదు.. ధైర్యం తప్ప ఏమీ తెలియని కళ్లల్లో మొదటిసారి భయం పొరలు కమ్ముకున్నాయంటూ బ్యాక్ గ్రౌండ్ వాయిస్‌తో సాగే సంభాషణలతో షురూ అయింది ట్రైలర్. ఎవరు చేశారిదంతా అంటుంటే.. చాలా పెద్ద కథ సామి.. రక్తంతో సముద్రమే ఎరుపెక్కిన కథ.. మా దేవర కథ.. అంటూ ప్రకాశ్ రాజ్ వాయిస్ ఓవర్‌తో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. స్టన్నింగ్‌గా సాగుతున్న ట్రైలర్ తారక్ అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించనున్నట్టు చెప్పకనే చెబుతోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర రోల్‌లో నటిస్తుండగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్ విడుదలకు ముందే అనార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద ప్రీ సేల్స్‌లో రూ.8.2 కోట్ల మార్క్‌ను అధిగమించి అరుదైన ఫీట్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ట్రైలర్ విడుదలకు ముందే వేగంగా 1 మిలియన్ డాలర్ క్లబ్‌లోకి చేరిన తొలి ఇండియా సినిమాగా అరుదైన రికార్డు నమోదు చేసింది.